
"ఏ స్త్రీమూర్తీ చెయ్యలేని చెయ్యకూడని సాహసం చేస్తోందతను. తన కాపురం ఎలాంటి ఒడిదుడుకులు లేక సాఫీగా సక్రమంగా సాగిపోవాలంటే యిలాంటి అరుదైన సాహసాలు చెయ్యక తప్పదు" తనకి తనే చెప్పుకుంది. సుమిత్ర గోడవాలుగా వాలుకుర్చీలో పడుకుని.



కిటికీలోంచి యీదురుగాలితోబాటు చీకట్లు కూడా రెక్కలుతెగిన పక్షుల్లా వచ్చి తన మొహం నిండా అలుముకుంటున్నాయి. ఆమె కనురెప్పల క్రింద ఎన్నాళ్ళనుండో పునరావృతమయ్యే 'నిద్రలేమి' గీతలుగా కలలువేసిన వాతల్లాగా అగుపిస్తున్నాయి. కళ్ళలో క్రూరత్వంతోకూడిన ఆక్రోశం, కన్నీళ్ళతడితో కలగలిసిన హృదయ సౌకుమార్యం. అంతకుముసుపు ఏడ్చినట్లుంది. నునుపైన ఆ సున్నితవదనం మీద కన్నీటిరేఖలు పల్చగా అగుపించీ అగపించనట్టు దోబూచులాడుతున్నయ్.

'అమ్మా' అవతలి గదిలోంచి కొడుకు పిలుపు విన్పించింది.కన్నీటి చారికల్ని తుడుపుకోవాలని, చెదిరిన తనజుట్టుముడి సవరించుకోవాలని, మొహంలో అపశ్రుతుల్ని సవరించాలని వ్యర్థ ప్రయత్నం చేసిందామె.

"షో టైమవుతోంది. భారతి యింకా తయారు కావడంలోనేవుంది. దానికొక్కసారి చెప్పు" షూకి లేసులు బిగించుకుంటూ అన్నాడు.

నిశ్శబ్దమైన నవ్వొకటి నవ్వి, "అన్నయ్య తయారై నీకోసం ఎదురుచూస్తున్నాడే! త్వరగా కానీ" కూతుర్ని కేకేసి [illegible]ంది సుమిత్ర.

అయిదు నిముషాలతర్వాత ట్రిమ్‌గా తయారై బైటకొచ్చిన కూతురికేసి కన్నార్పకుండా చూసి, "డబ్బులు సరిపోతాయా, [illegible]ంకేమైనా కావాలా" అంది చూపుమార్చి కొడ[illegible]వు చూస్తూ.

"ఈ మధ్య యీ ఆటోడ్రైవర్లు మరీ డిమాండ్ చేస్తున్నారే. ఓ పది ఎక్కువుంటే మాకు మంచిది. కాళ్ళీడ్చుకుంటూ హాలునుంచి బయటకి నడిచే భారం తప్పుతుంది" అంటూ తల్లి అందించిన పది నోటును పర్సులో పెట్టుకుంటూ "పదవే చెల్లాయ్...మళ్ళీ టిక్కెట్లయిపోతాయి" అంటూ హడావిడిగా బైటికెళ్ళిపోతున్న అన్నయ్య నను సరించింది చెల్లాయి. ఆ క్షణాన వాళ్ళకు ఆనందంగా వుంది గానీ...ఎప్పుడూ సెకండ్‌షోలకి అనుమతించని అమ్మ యీ రోజు అడగ్గానే అనుమతించి, అడిగి మరీ డబ్బులిచ్చిందేమిటా అని ఇద్దరూ ఎవరికి వాళ్ళే కాస్సేపు ఆలోచించి ఆ తర్వాత సినిమా ఆలోచనలో పడ్డారు.

కొడుకు కూతురు బైటకెళ్ళిపోయేక తన పథకంలో తొలి భాగం పూర్తయినట్టు భావించి బరువుగా ఓ నిట్టూర్పు విడిచి భర్త పడకగదిలోకి నడిచింది సుమిత్ర.

పడక–గది ఖాళీగా వున్నాయ్.

గదినంతా ఓ మారు జాగ్రత్తగా కలయజూచింది ... ఆ గదిలో తనకు పాతికేళ్ళ అనుబంధమున్నా ఈ పాతికేళ్ళలోనూ...ఆ గదిలో ఏరోజుకారోజు సరికొత్త అనుభవాలుఎదురయ్యేవి తనకు. అందులో కొన్ని ఆనందాన్నిచ్చేవి. కొన్ని ఏడిపించేవి. కొన్ని ఏడుపులో ఆనందాన్నిచ్చేవి. మరికొన్ని ఆనందంలో ఏడుపు చూపించేవి. కానీ అవి రానురాను గుండెల్ని పిండిచేసే ఏడుపుకే పరిమితైపోయి తన జీవితపు రూపురేఖల్ని, ఆలోచనా రీతుల్ని పూర్తిగా మార్చేసేయి.

అందుకు పూర్తిగా కారకుడు తన భర్తే.

అతడొక మండుతున్న అగ్నివలయం. ఆ అగ్ని వలయాన్ని ప్రేరేపిస్తూ...అతన్ని అనుక్షణం రాక్షసుడుగా తీర్చే కేంద్ర బిందువు త్రాగుడు. ఆయన త్రాగుతున్న కారణంగానే తనకిన్ని సమస్యలు, మానసిక రుగ్మతలు. ఏ విధంగానూ సంతోషంగా వుండలేని ఒకానొక సంకట స్థితి!

పాతిక ఎకరాల శ్రేష్ఠమైన మాగాణిలో పదెకరాలు, కామధేనువులాంటి కొబ్బరితోటలో సగ భాగం...తన నగల్లో ఆభరణాల్లో పాతికభాగం... అంతకుమించి తనకూ తన కుటుంబానికి అనువంశికంగా వస్తున్న పరువుప్రతిష్ఠల్లో ముప్పాతిక భాగం అతని త్రాగుడు కారణంగానే హరించుకుపోయాయి.

ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న ఒక్కగానొక్క కొడుకు, పెళ్ళీడుకెదిగి 'తన స్నేహితురాళ్ళ పెళ్ళిళ్ళకు హాజరై' తనకాభాగ్యం ఎప్పుడా అని అనుక్షణం ఎదురుచూసే కూతురొకటి వుందని ఆయనకు లేదు.

తనేమో...తన త్రాగుడేమో! పూటుగా పీకలదాకా త్రాగి ఏ అర్ధరాత్రికో యింటికొచ్చి యింట్లో వాళ్ళందర్నీ ఏదోవిధంగా యిబ్బంది పెట్టడం మాత్రం బాగాతెలుసు. అయిబ్బంది యింకాయింకా కొనసాగితే?

తినడానికి తనకు తిండివుండదు.

కట్టుకోవడానికి సరైన బట్టవుండదు.

ఇది నాది అని చెప్పుకునేందుకు వస్తువొకటి మిగలదు.

వీళ్ళు నావాళ్ళు అని గర్వించేందుకు ఆప్తులొక్కరూ వుండరు.

అటువంటి భయంకరమైన ఒంటరితనం తనకు సంక్రమించడం అంటూ జరిగితే శోకాలే తన లోకంగా ఏకాకి ఏడుపు ఏడవడం తప్ప తనేమీ చెయ్యలేదు.

అందుకే తను దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. తన త్రాగుబోతు భర్త తాలూకు విషపునీడలు తన పిల్లల భవిష్యత్తులపైకి ప్రాకకుండా చెయ్యాలి. ఈ అనంతయాగంలో తనేమై

# పైషిత్రో


## 'రెండంచుల కత్తి'

పోయినా ఫర్వాలేదు. తను ఏం పోగొట్టుకున్నా ఫర్వాలేదు. తమ భవిష్యత్తులో అందంగా తీర్చి ధిద్దుతారని తమ మీద శతకోటి ఆశల్ని పెంచుతున్న కన్నబిడ్డల కళ్ళలో కన్నీటి సుడిగుండాలు మాత్రం తను చూడలేదు. చూడకూడదు.

అందుకే యీ సాహసం.

గదిలో ఓ మూలగా ఎత్తైన స్టూలుమీద వుంచిన నీళ్ళకూజా మూతతీసి చూసింది. నీళ్ళు కొద్దిగా వున్నాయి. అందులో ఒక్కబొట్టు కూడా మిగల్చకుండా ప్లాస్టిక్ బక్కెట్లోకి ఒంపేసింది. గ్లాసులు, జగ్గూ బక్కెట్లో పడవేసి ఓపిగ్గా మోసుకెళ్ళి వంటింట్లో పడేసి మళ్ళీ గదిలోకొచ్చింది.

సీలింగ్ ఫ్యాన్ వేగం పెంచింది.



అయినా ఆమె మొహం మీద జారుతున్న స్వేదబిందువుల పరిమాణంలో మార్పేలేదు.

గదికి వున్న రెండు కిటికీలను పూర్తిగా మూసేసి తృప్తిగా నిట్టూర్చింది. ఆ తృప్తిలో ఒక్కొక్క చీకటి కారణం వెన్నెలగానాన్ని ఆస్వాదిస్తున్న అనుభూతి.

గదిలో ఎక్కడా నీటి చెమ్మలేదు.

గదిలో శబ్దం సన్నగా తప్ప యిరుగూపొరుక్కి వినిపించేంత పెద్దగా బైటకొచ్చే అవకాశంలేదు.

చకచకా గదినంతా మరోసారి పరిశీలించి టేబిల్ డ్రాయరులోవున్న తాళం కప్ప తీసుకుని బైటికి నడిచింది సుమిత్ర.

బాగా తాగినప్పుడు అస్తమానం మంచినీళ్ళ కోసం యిబ్బంది పెట్టడం తన భర్తకి అలవాటు. పావుగంటకోసారి మంచినీళ్ళు అనే అరుపులు భరించలేక అతని గదిలో ఓ కూజా ఏర్పాటు చేసింది తనే. సమయానికి మంచినీళ్ళు అందకపోతే తనకు తాను గొంతునులుముకుంటూ ...... పిడికిళ్ళు బిగించి గుండెల్ని గుద్దుకోవడం తన భర్త బలహీనతలు.

ఇన్నాళ్ళు ఆ దృశ్యాలు చూడ్డానికి తాను భయపడేది. ఆ దృశ్యాల పర్యవసానాలు తల్చుకుంటే గుండె జలదరించేది. ఇప్పుడో-ఆ దృశ్యం చూడాలని మనసు ఆరాటపడుతూంది. అలాగని-

సుమిత్రని రాక్షసి అనుకోడానికి వీల్లేదు. ఆమె మామూలు స్త్రీ. అందునా భారతీయ వివాహ సంస్కృతిని నరనరాలలో జీర్ణింపజేసుకుని నిస్సారమైనా...నిశ్శబ్దమైనా ... భరిస్తూ వస్తున్న పాత కాలపు ఆడది.

(ఆమె హృదయంలో కలిగిన సంచలనానికి సంక్షోభానికి భాషారూపం యివ్వాలంటే కుదిరే పనికాదు. అందుకే ఆమె హృదయంలోకి నేరుగా ప్రవేశించి పరిశోధించే అధికారం మీకిస్తున్నాను.)

* * *

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంటే ... నిశ్శబ్దించేసే నిష్ఠూరపు హడావిడితప్ప. పదకొండుంబావు అవుతుండగా గేటు తలుపులు తోసుకునివచ్చేడు గణపతి. అతను తాగుతున్నప్పుడు ఒంటిమీదపడ్డ విస్కీ, తాగినమైకంలో బట్టలకు సెంటుమాదిరి రాసుకున్న విస్కీ...ఎండిపోయిన పెదాలకింద యింకిపోయి పిడుచకట్టుకుపోయిన విస్కీ ... ఏకరూపధారియై వరండాని ఒక్కసారిగా ఘుమఘుమలతో ముంచెత్తింది.

ఎప్పట్లాగే భార్య విసురూ విసుగూ మాటలు కోపంలో వినిపిస్తాయేమోనని చెవిని అప్రమత్తంగా వుంచేడు గణపతి.

అపరకాళికలా గుమ్మానికి అనుకుని వున్నప్పటి భార్యరూపం కనిపిస్తుందేమోనని ఒక కంటిని ఓరగా తెరిచివుంచాడు.

ఏటువంటి మాట వినిపించలేదు.

నిశ్శబ్దం.

ఎటువంటి దృశ్యమూ కనిపించలేదు.

చీకటి.

తూలుతూ వరండా మెట్లెక్కి హాల్లోకి వచ్చాడు. క్రొవ్వొత్తి వెలిగించివుంది. ఎక్కడా భార్య జాడలేదు.

ఇల్లంతా పిన్‌డ్రాప్‌సైలెన్స్‌గా వుంది. మితిమీరిన మైకంలో ఆలోచించడానికి మెదడు బద్ధకించిన కారణంగా కనుబొమలు యాంత్రికంగా ఎగరేసి తన గదిలోకి తోలుకుంటూ నడిచేడు.

ఎదురుగా వున్న గదిలో కూర్చొని కిటికీలోంచి ఆ తమాషా చూస్తున్న సుమిత్ర నరాలు టెన్షన్‌తో బిగుసుకుపోయేయి. తను మెయిన్‌స్విచ్ ఆఫ్ చేసిన కారణంగా కరెంటుకూడా లేక చెమట్లు ధారపాతంగా కురుస్తున్నాయి.

అడుగులో అడుగేసుకుంటూ తన గదిలోంచి బైటికొచ్చి, భర్త గది ముందరాగింది.

ఒంటిమీదవస్త్రం స్థానభ్రంశం చెందిన విషయం కూడా తెలీని ఇంటాక్సికేషన్‌లో బెడ్‌మీద అస్తవ్యస్తంగా పడుకుని కనిపించేడు భర్త.

మెల్లగా తలుపులు మూసేసింది సుమిత్ర, చప్పుడుకాకుండా జాగ్రత్త పడుతూ.

అచేతనావస్థలో స్థాణువు మాదిరి పడున్న గణపతికిదేమీ తెలీదు.

గబగబా వెళ్ళి మెయిన్ స్విచ్ ఆన్ చేసి తన గదిలోకొచ్చి ఫేన్ వేసుకున్నా సుమిత్రకు వూపిరి అందడంలేదు సరిగ్గా.

నిముషాలు బరువుగా గడుస్తున్నాయి.

నాడివేగం పెరిగింది.

ఆ క్షణంలో కుతకుత ఉడికిపోయే తన రక్తాన్ని శరీరంలోంచి తొలగించేసి,ఏవైనా చల్లటి మంచు ప్రవాహాల్ని ప్రవేశపెడ్తే బావుండుననిపించింది సుమిత్రకి.

దాదాపు అర్థగంట గడిచింది.

భర్త గదిలోంచి కూజాదొర్లిపడ్డ శబ్దం !

ఆమె గుండెలు ఝల్లు మన్నయ్.

శబ్దం వెంటనే 'సుమిత్రా' అన్న గావుకేక !

తలుపులు కిటికీలు మూసివేసినందువల్ల శబ్దం పెద్దగా బైటికి రాలేదు. ఆమె గుండెదడలో మార్పులేదు.... మొహమంతా స్వేదంతో నిండిపోయింది.

"సుమిత్రా !" ఏదో బరువైన పదార్థం దబ్ మని పడ్డ చప్పుడు.

వూపిరి బిగపట్టి, స్థాణువులా నిలబడుందామె.

"గొంతెం.....డిపో.......తోంది.....దాహం..... సుమ్మిత్రా...." గుండెలు పగిలేట్టు అరుస్తూ.... తలుపులు దబదబ కొడుతున్నాడు గణపతి.

ఎందుకో భయంగా...,[illegible]దంగా.... గుండెలు పగిలేలా...దిక్కులు పిక్కటిల్లేలా....బ్రహ్మాండం దద్దరిల్లే పైశాచికపు వికట్టాహసం చెయ్యాలనిపించింది సుమిత్రకి. ఆమె మనసు ఎందుకో విహంగంలా....గగనపథానికభిముఖమైంది.

ఇంకో పదినిముషాలాగితే....ఆ అరుపులు ఆగిపోతాయి. అఫ్‌కోర్స్ తత్ఫలితంగా తన తాళి తెగుతుంది....గాజులు, పూలు బొట్టు జలజలా రాలిపోయి....పోతేపోనీ....పోతే....



## స్టేటు ఫస్టు

"నాన్నగారు నేను స్టేటుఫస్టు వచ్చాను. దీవించండి' చెప్పాడు తండ్రి కాళ్ళమీద భక్తిగా పడుతు కొడుకు.

'మార్కులిస్టు వచ్చేవరకూనాకు నమ్మకం లేదోయ్' కొట్టి పారేశాడు తండ్రి.

ఆర్. డేవిడ్‌విల్సన్
కావలి

"సుమిత్రా" మనిషన్నవాడు అంతకన్న అణువంతకూడా ఎక్కువ అరవలేనంత స్థాయిలో అరిచేడు గణపతి.

సుమిత్ర ఆలోచనా ప్రవంతికి ఆనకట్ట వేసినట్టయింది.

రెండు నిముషాలపాటు ఆమె మొహంలో గుండెల్లో కళ్ళల్లో అగ్నిపర్వతాలు బంతాట ఆడుకున్నాయి. అవతల్నుంచి గణపతి కేకల్లేవు. ఆమె అరికాళ్ళకు చెమట్లు పట్టేయి. ఇంకోనిముషం చూసింది. నిశ్శబ్దం.

ఏమైంది.... ఏమైయుంటుంది.... ఆమెలో ఆతృత, కంగారు.

"ఏమండీ !" ఒక్క గావు కేకపెట్టి పంటింట్లోంచి జగ్గుతో నీళ్ళతీసుకొచ్చి గబగబా తలుపులు తీసి స్పృహ తప్పిపడున్న భర్తతల ఒళ్ళోపెట్టుకుని.... అతని స్పృహలోకి తెచ్చే ప్రయత్నంలో మునిగి పోయింది. ఎంతైనా [illegible]స్త్రీ హృదయం కదామరి ! *



## గాయకుడికి గుడి

మాయాబజార్ సినిమా విడుదలయ్యాక కృష్ణుడి వేషంలో వున్న ఎన్. టి. రామారావు చిత్రాలు చాలామంది పూజా మందిరాల్లో వెలిశాయన్న సంగతి యిప్పటికీ చెప్పుకుంటారు. ఓ కళాకారుడిని ఇంత పిచ్చిగా ఆరాధించటం ఒక్క తెలుగునాటే కాదు విదేశాల్లో కూడా ఉంది.

సౌత్ లండన్‌లోని పెక్‌హేమ్ అనేచోట మిసెస్ ఇర్మాబ్లాంట్‌ఫ్లవర్ అనే 51 ఏళ్ళ ఆవిడ పాప్‌సింగర్ ఎల్విస్ ప్రెస్లీ ఫేన్. అతని మరణానంతరం తన యింట్లో ఎల్విస్‌కి ఓ గుడి ఏర్పాటు చేసింది. గిటార్ పట్టుకుని పాటపాడే అతని నిలువెత్తు సైజు కలర్ ఫోటో ఒకటి ఆ గుళ్ళో పెట్టింది. ఎల్విస్ ప్రెస్లీ యింటి ముందు భాగం ఎలా వుందో అలా అమర్చింది ఆ మందిరం. ఇంకా ఎల్విస్ ఫొటోలు అనేకం ఆ గదిలో వున్నాయి.

ఎల్విస్ మరణించిన రెండో ఏని వర్శరీకి ఆమె, ఆమెకు తోడు లిండా జెన్నింగ్స్ (వయసు 30) మరో 12 మంది ఎల్విస్ ఫేన్స్ ఆ రోజంతా ఎల్విస్ రికార్డ్స్ వింటూ ఆ పూజామందిరంలో గడిపేసారు.

ఆమె కొడుకులు అమెరికాలోని మెంఫిస్ నగరం దగ్గరున్న ఎల్విస్ యింటికి తీర్థయాత్రకి వెళ్ళడానికి డబ్బు సమకూర్చుకుంటున్నారు. *

యం. వి. కె.

